# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం | 31 మే 2025 | పేజీలు 8


## ప్రభుత్వ ఉద్యోగుల అలసత్వంపై
# ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్

- సూర్యాపేటలో మంత్రులు ఉత్తమ్, తుమ్మల పర్యటన
- ప్రభుత్వమే చివరి గింజ వరకు వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టీకరణ
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ

-4 లో



## జీడిమెట్లలో..!
# రూ.150 కోట్ల కుంభకోణం







### పెంగ్విన్ సెక్యూరిటీ సంస్థ పేరుతో..ఘరానా మోసం..

- జీడిమెట్ల పియస్ పరిధి చింతల్‌లోని పెంగ్విన్ సెక్యూరిటీ మోసం..
- బాలాజీ, శ్వేత అనే ఇద్దరు పథకం ప్రకారమే పెంగ్విన్ సెక్యూరిటీ కంపెనీ స్థాపించారు..
- రెట్టింపు ఆశ చూపించారు.. కోట్లు కొల్లగొట్టి బోర్డు తిప్పేసి ఉడాయించారు..
- లబోదిబోమంటున్న బాధితులు.. రూ.1. లక్ష నుండి రూ.1 వరకు పెట్టుబడులు..



మోసపోయిన పెంగ్విన్ కంపెనీ చేతిలో మోసపోయిన బాధితులు..

అత్యాశ కొంపకు చేటు అంటే ఇదేనేమో.. అత్యధిక వడ్డీలతో లాభాలను ఆశించిన బాధితులకు..! ఘరానా మోసగాళ్ళు కుచ్చుటోపి పెట్టి జంప్ అయ్యారు.. అదేదో చిన్నా చితకా డబ్బుల వ్యవహారం మాత్రం కాదండోయ్..! సుమారు రూ.150 కోట్ల కుంభకోణంలో ఇరుక్కుపోయారు.. 1500 మంది కస్టమర్‌లను ఆకర్శించిన కేటుగాళ్ళు బోర్డు తిప్పేసి దర్జాగా బిస్తర్ సర్దేశారు.. విషయం తెలుసుకున్న బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి వచ్చింది.. జీడిమెట్ల పియస్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనలో శుక్రవారం 15 మంది బాధితులు మాత్రమే ఫిర్యాదు చేసినట్లు సమాచారం.. **జీడిమెట్ల, పెన్ పవర్, మే 30:**

-2లో



పెంగ్విన్ సెక్యూరిటీ సంస్థ కంపెనీ నిర్వహకుడు బాలాజీ..ఫైల్‌ఫోటో..



పెంగ్విన్ కంపెనీ నిర్వహకురాలు స్వాతి..ఫైల్‌ఫోటో

# మూడు నెలలకు సరిపడా.. రేషన్ బియ్యం పంపిణీ..

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి..

- రేషన్ షాపుల నిర్వహణలో యజమానులు తప్పక సమయపాలన పాటించాలి..
- 3 నెల్లకు సరిపడా ఒకేసారి సన్న బియ్యం పంపిణీ,సమస్యలు తలెత్తకుండా చూడాలి.
- లబ్దిదారులకు జూన్ 1 నుండి 30 వరకు జూన్, జూలై. అగస్టు 3 నెలలకి బియ్యం..
- ఒకేసారి పంపిణీ చేస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని డీలర్‌లకు ఆదేశాలు..

-3 లో



పహల్గామా ఉగ్రదాడితో పాక్‌పై ఏక్షణంలో అయినా యుద్ధం ప్రకటించే అవకాశం ఉందనే ఉద్దేశంతో.. ఆ సమయంలో కేంద్ర ప్రభుత్వం ముందస్తు నిర్ణయంలో భాగంగా ఆదేశాలు జారీచేసిందని..! అందుకే పేదలకు అందించే రేషన్ సన్న బియ్యాన్ని, మూడు నెలలకి సరిపడా ఒకేసారి పంపిణి చేయాలని..! కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నందున, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది.. ఒకవేళ యుద్ధం కొనసాగితే, మూడు నెలలపాటు సరిపడా రేషన్ ప్రకటించింది.. అందులో భాగమే జూన్, జూలై, ఆగష్టు, నెలలకి ఒకేసారి ఈ రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియ.. మరోవైపు ఈ సారి ముందస్తు రుతుపవనాలతో భారీ వర్షాలు ఉన్నాయనే వాతావరణ హెచ్చరికలు తోడై.. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.. **మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 30:**

# జూన్ 3 నుండి.. రెవెన్యూ సదస్సులు..

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 30:** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన, భూభారతి చట్టం అమలులో భాగంగా, జూన్ 3 నుండి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.. జిల్లాలోని మేడ్చల్, శామీర్ పేట్, ఘట్కేసర్, మూడుచింతలపల్లి, గండిమైసమ్మ, దుండిగల్ మండలాలలోని గ్రామాల వారిగా ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు.. ఆయా గ్రామ ప్రజలు ఏవైన భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ సదుస్సులలో రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించాలని,ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి, సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు..

**Muduchinthalapally Mandal:**

| Sl. No. | Name of the villages | | Date | Timings |
|---|---|---|---|---|
| 1 | Mc Pally, Chinnaparvathapur | **Nagisettipally** | **03.06.2025** | 09:30 AM to 04:00 PM |
| 2 | Potharam | **Keshavapur, Yakathpur** | **04.06.2025** | 09:30 AM to 04:00 PM |
| 3 | Keshavaram | **Usharpally** | **05.06.2025** | 09:30 AM to 04:00 PM |
| 4 | Jagganguda, Sampanbole | **Uddemarry** | **06.06.2025** | 09:30 AM to 04:00 PM |
| 5 | Kolthur | **Adraspally** | **09.06.2025** | 09:30 AM to 04:00 PM |
| 6 | Anantharam | **Lingapur** | **10.06.2025** | 09:30 AM to 04:00 PM |
| 7 | Laxmapur | **Narayanapur** | **11.06.2025** | 09:30 AM to 04:00 PM |

**Gandimaisamma Dundigal Mandal:**

| Sl. No. | Name of the villages | | Date | Timings |
|---|---|---|---|---|
| 1 | Dommara Pochampally | **Shambipur** | **03.06.2025** | 09:30 AM to 04:00 PM |
| 2 | Dundigal | **Bahdurpally** | **04.06.2025** | 09:30 AM to 04:00 PM |
| 3 | Gagillapur | **Bowrampet** | **05.06.2025** | 09:30 AM to 04:00 PM |
| 4 | Mallampet | **Nagloor** | **06.06.2025** | 09:30 AM to 04:00 PM |

జూన్ 3 నుండి ప్రారంభమయ్యే భూ భారతి సదస్సుల వివరాలు..

# జీడిమెట్లలో..! రూ.150 కోట్ల కుంభకోణం







## PENGUIN SECURITIES

Brighten your financial future with exciting offers

From JAN 30 - FEB 10

Get This Offer with Gold Membership of Rs 60,000

| Investment | Monthly Income | Duration In Months | Total Gain |
|---|---|---|---|
| 1,00,000 | 12,500 | 16 | 2,00,000 |
| 2,00,000 | 25,000 | 16 | 4,00,000 |
| 3,00,000 | 37,500 | 16 | 6,00,000 |
| 4,00,000 | 50,000 | 16 | 8,00,000 |
| 5,00,000 | 62,500 | 16 | 10,00,000 |
| 10,00,000 | 1,25,000 | 16 | 20,00,000 |


- మొదటి పేజీ తరువాయి

జీడిమెట్ల పి.యస్ పరిది చింతల్‌లో భారీమోసానికి తెరలేపి బోర్డు తిప్పేశారు.. అధిక మొత్తంలో లాభాలిస్తామని ఆశ చూపించి మోసం చేసిన "ది పెంగ్విన్ సెక్యూరిటీస్ సంస్థ" సుమారు రూ.150 కోట్లు వసూళ్ళు చేసి ఉంటారని బాధితుల ఆరోపిస్తున్నారు..! ఆ సంస్థ నిర్వాహకులు బాలాజీ, స్వాతీ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.. ఇన్వెస్ట్ చేసిన డబ్బులకు అధిక వడ్డీ ఇస్తామని చెప్పి 1500మంది కస్టమర్ల నుండి రూ.150 కోట్లు వసూల్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.. కోట్లు కొల్లగొట్టి, బోర్ట్ తిప్పేసిన ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి చింతల్ లో చోటుచేసుకుంది.. పక్కా పథకం ప్రకారమే నిందితులు బాలాజీ, శ్వేత ఇద్దరు పెంగ్విన్ సెక్యూరిటీ అనే కంపెనీ స్థాపించి, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో నమ్మించి పెంగ్విన్ సెక్యూరిటీ కంపెనీ లో పెట్టుబడి పెట్టించి, మోసం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు..

## ఈవోడబ్ల్యు కేసు నమోదు..

శుక్రవారం సంస్థ కార్యాలయంలో కస్టమర్లు నిలదీయడంతో నిర్వాహకులు చేతులెత్తేశారని.. దింతో భాదితులు మోసపోయామని గ్రహించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.. భాదితుడు సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెంగ్విన్ సెక్యూరిటీస్ సంస్థ నిర్వాహకులు బాలాజీ, స్వాతిలపై కేసు నమోదు చేశారు.. ప్రస్తుతం కొద్దిమంది బాధితుల ఫిర్యాదు మేరకు రూ.6.5 కోట్ల మోసం జరిగినట్లు ప్రాథమికంగా తేల్చారు.. బాధితుల జరిగింది. ఇంకా ఈ యొక్క బాధ్యతల సంఖ్య, అదేవిధంగా, మోసపోయిన డబ్బుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తుంది.. దీనిపై డిపాజిట్ ఆక్ట్ ప్రకారం ఇక్కడ కేసు నమోదు చేసి ఎకానామికల్ అఫెన్స్ వింగ్‌కు బదిలీ చేస్తామని చెప్పిన పోలీసులు మీడియాతో మాట్లాడడానికి నిరాకరించినట్లు సమాచారం..

## అధిక వడ్డీకి ఆశపడ్డారు.. నిజం తెలిసి చతికిల పడ్డారు..

లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తే ప్రతి నెల రూ.10 వేల చొప్పున, పెంగ్విన్ కంపెనీ సంస్థ కస్టమర్‌లకు 20 నెలలు చెల్లించే విదంగా నమ్మించారు.. దింతో చాలా మంది కంపెనీ పేరిట బాండ్‌ల రూపంలో 1500 మంది పెద్ద మొత్తంలో డిపాజిట్ చేశారు.. 5 నెలలు సక్రమంగా నగదు చెల్లించారు.. ఆ తర్వాత కంపెనీ బోర్డు తిప్పేశారు.. ఒక్కొక్కరు రూ.1 లక్ష నుంచి రూ.1 కోటి వరకు పెట్టుబడి పెట్టారు.. గత కొన్ని రోజులుగా సంస్థ నిర్వాహకులు డబ్బులు చెల్లించకుండా తప్పించుకొని తిరుగుతుండటంతో..! మోసపోయామని గుర్తించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు..

# హైదరాబాద్‌లో రూ.3 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపాయి. శుక్రవారం (మే 30) సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా హెరాయిన్ పట్టుబడింది. ఒకటిన్నర కిలోల హెరాయిన్‌ను ఎస్వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.. నగర శివారు షాద్‌నగర్‌లోని ఓ దాబాలో స్మగ్లర్ల ముఠా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే రంగంలోకి దిగిన ఎస్వోటీ పోలీసులు సదరు దాబాపై మెరుపు దాడి చేశారు. ఈ క్రమంలో హెరాయిన్‌తో పాటు గంజాయి, ఓపీఎం డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.3 కోట్లకు పైనే ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. యువత జీవితాన్ని చిత్తు చేస్తోన్న మత్తు పదార్థాలు, డ్రగ్స్‌ను ఉపేక్షించొద్దన్న ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా మార్చాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మత్తు పదార్థాలపై పోలీసులు సీరియస్ యాక్షన్ తీసుకుంటున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్ స్మగ్లర్ల ఆట కట్టిస్తున్నారు.





# మూడు నెలలకు సరిపడా... రేషన్ బియ్యం పంపిణీ

## మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి..



మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి (రెవెన్యూ)..



పహల్గామా ఉగ్రదాడితో పాక్‌పై ఏక్షణంలో అయినా యుద్ధం ప్రకటించే అవకాశం ఉందనే ఉద్దేశంతో.. ఆ సమయంలో కేంద్ర ప్రభుత్వం ముందస్తు నిర్ణయంలో భాగంగా ఆదేశాలు జారీచేసిందని..! అందుకే పేదలకు అందించే రేషన్ సన్న బియ్యాన్ని, మూడు నెలలకి సరిపడా ఒకేసారి పంపిణి చేయాలని..! కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నందున, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది.. ఒకవేళ యుద్ధం కొనసాగితే, మూడు నెలలపాటు సరిపడా రేషన్ ప్రకటించింది.. అందులో భాగమే జూన్, జూలై, ఆగష్టు, నెలలకి ఒకేసారి ఈ రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియ.. మరోవైపు ఈ సారి ముందస్తు రుతుపవనాలతో భారీ వర్షాలు ఉన్నాయనే వాతావరణ హెచ్చరికలు తోడై.. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 30:

### లబ్దిదారుల తాకిడికి తగ్గట్టుగా వసతులు కల్పించండి..

గతంలో మునుపెన్నడూ లేని విధంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టినందున..! రేషన్ షాపుల వద్దకు లబ్దిదారులు(కార్డు దారులు) భారీగా తరలివచ్చే అవకాశం ఉంది..! ఈ రద్దీని దృష్టిలో పెట్టుకొని, త్రాగునీరు, తదితర వసతులు కల్పించి, సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రణాళిక బద్దంగా సిద్దం కావాలన్నారు.. ఈ పథకానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నందున అందుకు తగ్గట్టుగానే సన్న బియ్యం పంపిణీకి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవలన్నారు.. అదేవిధంగా రేషాన్ షాపుల్లో 50 శాతం స్టాక్ ఉన్న సమయంలోనే తిరిగి గోదాముల నుండి సరుకు వచ్చేవిధంగా, ముందస్తుగా ఆర్డర్ చేయాలన్నారు..

- రేషన్ షాపుల నిర్వహణలో యజమానులు తప్పక సమయపాలన పాటించాలి..
- 3 నెల్లకు సరిపడా ఒకేసారి సన్న బియ్యం పంపిణీ,సమస్యలు తలెత్తకుండా చూడాలి.
- లబ్దిదారులకు జూన్ 1 నుండి 30 వరకు జూన్, జూలై. అగస్టు 3 నెలలకి బియ్యం..
- ఒకేసారి పంపిణీ చేస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని డీలర్‌లకు ఆదేశాలు..

లిరేషన్ కార్డులు ఉన్న లబ్దిదారుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని అన్నారు.. సాంకేతిక సమస్యలు ఏమైనా వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.. నిర్లక్ష్యంగా వ్యవహించిన వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.. అధికారులు, డీలర్లు, స్టేజి 1, అండ్ 2 కాంట్రాక్టర్‌లు, సమన్వయంతో పనిచేసి, ఈ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం

ఈ సమావేశంలో సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్‌లు శ్రీనయ్య, శ్రీపాల్, ఎయస్ఓ లు సంధ్య, కళ్యాణ్, రేషన్ షాపుల డీలర్లు, స్టేజీ-1, స్టేజీ-2 కాంట్రాక్లర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్లోన్నారు..

### సరుకులు చేరవేయడంలో అలసత్వం తగదు..

మండల్ లెవెల్ స్టాక్ పాయింట్‌ల నుండి రేషన్ షాపులకు నిర్దేశించిన సమయంలోపు పూర్తిస్థాయి స్టాక్‌ను చేర వేయడంలో, అధికారులు, కాంట్రాక్టర్‌లు అలసత్వం వహించరాదని స్టేజీ-1 కాంట్రాక్టర్లకు సూచించారు.. నిర్దేశించిన సమయం లోపు స్టాక్ పాయింట్లకు సన్న బియ్యం చేరుటకు చర్యలు తీసుకోవాలని స్టేజీ-2 కాంట్రాక్టర్లను అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. రేషన్ షాపులకు దిగుమతి అయిన స్టాక్‌ను, పంపిణీ చేసిన బియ్యం వివరాలను రోజువారిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి , నివేదించాలని సంబంధిత అధికారును అదనపు కలెక్టర్ ఆదేశించారు..

ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ రేషన్ కార్డ్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజేయేందర్‌రెడ్డి రేషన్ డీలర్లకు సూచించారు.. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో ఎ.యస్.ఓలు, డిప్యూటి తహశీల్దార్లు (సివిల్ సప్లయ్), రేషన్ డీలర్లు, స్టేజీ - 1, స్టేజీ -2 కాంట్రాక్టర్లతో అడిషనల్ కలెక్టర్ సమావేశం అయ్యారు.. రేషన్ కార్డ్ లబ్దిదారలుకు వచ్చే మూడు నెలలకు (జూన్, జూలై, ఆగష్టు) సరిపడా సన్న బియ్యం ఒకే సారి పంపిణీ చేయనున్నారు.. జూన్ నెల 1వ తేది నుండి 30 వరకు, మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం పంపిణీ.. అందుకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, స్టాక్ నిల్వలు, విధివిధానాలు తదితర అంశాలపై సమీక్షించారు.. డియం. సుగుణబాయి, డియస్ ఓ శ్రీనివాసరెడ్డిలతో కలిసి, దిశానిర్ధేశం చేశారు. జిల్లాలో 618 షాపులు ఉండగా, మూడు నెలలకు 32933.198 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కేటాయించినట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు..

### రేషన్ కార్డుదారుల అందరికీ.. మూడు నెలలకు సరిపడా బియ్యం..

మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రంలో భాగంగా రేషన్ కార్డు కలిగిన ప్రతిఒక్క లబ్దిదారులకు జూన్ 1 నుండి జూన్ 30వ తేదీ వరకు జూన్, జూలై. అగస్టు- 2025 (3) నెలలకు సరిపడా సన్న బియ్యం ఒకే సారి పంపిణీ చేయనున్నందున తగిని జాగ్రత్తలు తీసుకోవాలని అదికారులను, డీలర్లను ఆయన ఆదేశించారు.. అందుకు అనుగుణంగా రేషన్ షాపులు ఉదయం, సాయంత్రం తప్పక సమయపాలన పాటించాలని సూచించారు.. మూడు నెలల కాలానికి ఒకే పంపిణీ చేస్తున్నందున ప్రతి షాపులో తగినంత స్టాకును నిల్వచేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.. సరిపడా స్టాక్ లేని యేడల సత్వరమే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి, తెప్పించుకోనుటకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే వాహనాలను అధికంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు,

# నేడు చలో వరంగల్..

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకి ప్రత్యేక స్వాగతం పలికే కలయిక..

- రాష్ట్రపతి చేతులమీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా వేడుకలు..
- మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి సిలివేరి శ్రీనివాస్ ఆద్వర్యంలో..
- చలో వరంగల్ కాళోజీ కళాక్షేత్రంలో నేడు మాదిగలు, మాదిగ ఉపకులాల సమావేశం..



మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు..

కుత్బుల్లాపూర్, పెన్ పవర్, మే 30: చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి సిలివేరు శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు.. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకున్న మందకృష్ణ మాదిగకు ఘనంగా స్వాగతం పలికేందుకు నేడు (మే 31న) చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు రాసమల్ల యాదగిరితో కలిసి జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి సిలివేరు శ్రీనివాస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు..శుక్రవారం సూరారం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అండ్ బాబు జగజీవన్ రామ్ భవనంలో పోస్టర్ ఆవిష్కరణ గావించారు.. సిలివేరి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకుని, నేడు (మే 31న) వస్తున్న మందకృష్ణ మాదిగకి పెద్ద ఎత్తున మాదిగ, మాదిగ ఉపకులాలు, అన్ని కుల సంఘాలు అనుబంధ సంఘాలు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.. అదేవిధంగా మాదిగల భవిష్యత్ ప్రణాళిక విషయమై, వరంగల్ కాళోజీ కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ సమావేశం ఉంటుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసరం రమేష్ మాదిగ, దళిత సంఘాల నాయకులు కాటం దేవయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మధురానగర్‌లో భారీ అగ్నిప్రమాదం.. ఏసీ కంప్రెషర్లు పేలి మంటలు!

- అపార్ట్‌మెంట్ 2వ ఫ్లోర్‌లో పేలిన ఏసీ కంప్రెషర్లు
- పెద్ద ఎత్తున చెలరేగిన మంటలతో దట్టమైన పొగలు
- ప్రాణభయంతో బయటకు పరుగులు తీసిన నివాసితులు
- ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది



హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ నగరంలోని మధురానగర్‌లో శుక్రవారం సాయంత్రం ఒక అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం సంభవించడంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.మధురానగర్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లోని రెండవ అంతస్తులో గల ఏసీలకు సంబంధించిన కంప్రెషర్లు పేలిపోయాయి. ఈ పేలుడు ధాటికి మంటలు ఒక్కసారిగా ఎగిసిపడి ఫ్లాట్‌లోకి వ్యాపించాయి. ఆపై ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించడం ప్రారంభించాయి.మంటలు వేగంగా వ్యాప్తి చెందడంతో పాటు దట్టమైన పొగలు అపార్ట్‌మెంట్ మొత్తాన్ని కమ్మేశాయి. ఈ ఊహించని పరిణామంతో అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న వారు భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో అర్థం కాని అయోమయ పరిస్థితిలో ప్రాణాలను కాపాడుకునేందుకు తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కొందరు సహాయం కోసం కేకలు వేస్తూ ఆర్తనాదాలు చేశారు.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలు ఇతర అంతస్తులకు వ్యాపించకుండా నిరోధించే చర్యలు చేపట్టారు.

## ప్రభుత్వ ఉద్యోగుల అలసత్వంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్

హైదరాబాద్ పెన్ పవర్: ప్రభుత్వ ఉద్యోగులు పనితీరులో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని, పాలనలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. సూర్యాపేటలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అధిక మొత్తంలో వరి ధాన్యం కొనుగోలు చేస్తోందని, చివరి గింజ వరకూ కొంటామని రైతులకు భరోసా ఇచ్చారు. రేషన్లో బియ్యంతో పాటు నిత్యావసరాలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను డెన్మార్క్ అత్యాధునిక టెక్నాలజీతో త్వరలో ప్రారంభిస్తామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే ఉదయ సముద్రం పనులను ఆపేసిందని ఆరోపించారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే కూలిపోయిందని, ఈ ఏడాది కాళేశ్వరం నీళ్లు అవసరం లేకుండానే ఎక్కువ వరి పండిందని పేర్కొన్నారు.

తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ అన్ని రంగాల్లో సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందన్నారు. ఇళ్లు లేని ప్రతి నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని, ఎవరూ తొందరపడొద్దని సూచించారు. ఉమ్మడి జిల్లాకు కృష్ణా, గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తామని, లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణలో 20 లక్షల ఎకరాలు ఆయిల్ పాం సాగుకు అనుకూలంగా ఉందని, అందుకు తగ్గట్టుగా ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని తుమ్మల వివరించారు.

## బీఆర్ఎస్ నుంచి బహిష్కరణ, కొత్త పార్టీ అంశాలపై స్పందించిన కవిత

హైదరాబాద్ పెన్ పవర్:ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తాను పూర్తిగా నిర్దోషినని, న్యాయస్థానం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని, పార్టీని బీజేపీలో విలీనం చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. నేడు మంచిర్యాలలో పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన కవితకు తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించి తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదని కవిత పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలనే ఆలోచనను ఆమె తీవ్రంగా ఖండించారు. ఒకవేళ బీజేపీతో బీఆర్ఎస్ కలిస్తే, అది మద్యం కేసులో నేరాన్ని అంగీకరించినట్లే అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. తనకు కొత్త రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. పార్టీ తనను బహిష్కరిస్తుందని తాను అనుకోవడం లేదని కూడా ఆమె పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ సంఘాలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కవిత వెల్లడించారు. ఈ సమావేశం ద్వారా బీసీల సమస్యలు, వారి అభ్యున్నతికి సంబంధించిన అంశాలపై చర్చిస్తామని ఆమె తెలిపారు.

## హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం.. ఐదంతస్తుల భవనంలో పేలిన ఏసీ కంప్రెషర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** చార్మినార్ పరిధిలోని గుల్జార్ హౌస్?లో ఇటీవల భారీ అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 17 మంది మరణించిన విషాదం మరువకముందే.. తాజాగా నగరంలో మరో ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. శుక్రవారం (మే 30) సాయంత్రం మధురానగర్‌లోని ఓ రెసిడెన్షియల్ అపార్ట్మెంట్?లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. %+%o5 బిల్డింగ్?లోని సెకండ్ ఫ్లోర్?లో ఒక్కసారిగా ఏసీ కంప్రెషర్లు పేలాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మంటలు ఎగసిపడుతుండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. అగ్ని ప్రమాదం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మిగితా ఫ్లోర్లలో ఉన్నవారిని ఖాళీ చేయించారు. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హొటల్‌లో బిర్యానీ తిన్న తర్వాత 8 ఏళ్ల బాలుడు మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:**కోయంబత్తూరులో విషాదం నెలకొంది. ఎనిమిదేళ్ల బాలుడు బిర్యానీ తిని మృతిచెందాడు. హొటల్ నుంచి కొనుగోలు చేసిన బిర్యాని తిన్న తర్వాత బాలుడు అస్వస్థతకు గురికాగా.. చికిత్సకోసం ఆస్పత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. వివరాల్లోకి వెళితే..తమిళనాడులోని కోయంబత్తూర్ లో ఈ ఘటన చోటు చేసుకుంది. గురువారం (మే29) రాత్రి శరవణంపట్టిలోని ఒక హొటల్ నుండి కొనుగోలు బిర్యానీని కుటుంబ సభ్యులతో కలిసి తిన్న ఎనిమిదేళ్ల బాలుడు శుక్రవారం ఉదయం శవమై కనిపించాడు. శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో అతని తండ్రి సత్యప్రభు అతన్ని నిద్ర లేపడానికి ప్రయత్నించగా సంజీవ్ శరీరంలో ఎటువంటి కదలిక లేదు. వెంటనే అతన్ని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అతనిని పరీక్షించి బాలుడిని కోయంబత్తూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి కి తీసుకెళ్లమని కోరారు. బాలుడిని పరిశీలించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు ప్రకటించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కోయంబత్తూరు మెడికల్ కాలేజీ ఆసుపత్రి కి పంపారు. శరవణంపట్టి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఎన్ని యుద్ధ విమానాలు కాదు.. ఎంతమంది ఉగ్రవాదులు చచ్చారో అడగాల్సింది: కిషన్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం (మే 30) హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందో అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.. అసలు పీవోకేను పాకిస్థాన్?కు అప్పగించిందే కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. బీజేపీ హయాంలో పలుమార్లు సర్జికల్ స్ట్రైక్స్ చేసి ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాం.. మరీ కాంగ్రెస్ హయాంలో ఒక్కసారైనా సర్జికల్ స్ట్రైక్స్ జరిగాయా..? అని ప్రశ్నించారు.

రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఆపరేషన్ సిందూర్?లో ఎన్ని రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయని కాదు.. ఎంత మంది ఉగ్రవాదులు మరణించారని అడగాల్సిందని చురకలంటిచారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశాలను కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ఢిల్లీలో బడే మియా.. హైదరాబాద్ లో చోటే మియా ఒకేలా మాట్లాడుతున్నారని రాహుల్, రేవంత్ పై ధ్వజమెత్తారు. బీజేపీ, ప్రధాని మోడీపై ఎన్ని విమర్శలు చేసినా.. సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ అపాయింట్మెంట్ దొరకడం లేదని ఎద్దేవా చేశారు.


# రహస్యంగా కలుసుకున్నరు.. ఒక్కటే సమాధానం చెప్పాలని డిసైడయ్యారు



**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ మంత్రి హరీశ్ రావు, ఈటల రాజేందర్ శామీర్ పేటలో రహస్యంగా భేటీ అయ్యారని టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కేసీఆర్ ఆదేశాలతోనే హరీశ్ ఈటలను కలిశారని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ విచారణపై మాట్లాడుకున్నారని చెప్పారు. విచారణలో ఒక్కటే సమాధానం చెప్పాలని ముగ్గురు డిసైడ్ అయ్యారని ఆరోపించారు మహేశ్ కుమార్ .
కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుంది. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారు. అని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.
కేసీఆర్, కిషన్ రెడ్డి కలయిక వల్లే బండి సంజయ్ ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారు. బీఆర్ఎస్ కు అమ్ముడుపోయిన నేతలెవరో రాజాసింగ్ చెబుతున్నారు.
ముందు కవిత, రాజాసింగ్ ప్రశ్నలకు కిషన్ రెడ్డి సమాధానంచెప్పాలి. కులగణన చేయాలంటే దమ్ముండాలి. కవిత వ్యాఖ్యలపై కేసీఆర్, కేటీఆర్, ఎందుకు స్పందించరు.? పదేండ్లు దోచుకున్నసొమ్మే బీఆర్ఎస్ లో గొడవలకు దారితీసింది. ప్రతి పార్టీలో కోవర్టులు ఉంటారు అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# ఒకే నెలలో తొమ్మిది భూకంపాలు:పాకిస్తాన్‌లో ఏం జరుగుతోంది?

**హైదరాబాద్ పెన్ పవర్:**పాకిస్తాన్ వరుస భూకంపాలు వెంటాడుతున్నాయి. 2025 మే నెలలోనే వరుసగా తొమ్మిది భూకంపాలు పాకిస్తాన్ ను కుదిపేశాయి. వాటి తీవ్రత 4.0 నుంచి 5.7 వరకు ఉంది. శు క్రవారం(మే30) కూడా రిక్టర్ స్కేల్ పై తీవ్రత 4.2 తో భూకంపం సంభవించింది. దీనికి ముందు గురువారం కూడా భూకంపం రిక్టర్ స్కేల్ పై 4.4 తీవ్రతతో నమోదు అయింది. వరుస భూకంపాలు ప్రజల్లో ఆందోళనను పెంచాయి. పాకిస్తాన్ లో తరుచు భూకంపాలు ఎందుకు వస్తున్నాయి...? వివరాల్లోకి వెళితే.. ఈ తరచుగా సంభవించే భూకంపాలతో ఇస్లామాబాద్ ,పెషావర్ నుం చి ఫైసలాబాద్ , హిందూ కుష్ ప్రాంతం వరకు అన్ని ప్రాంతాలు ప్రభావితం అయ్యాయి. పాకిస్తాన్‌లో భూకంపాలు ఎందుకు తరచుగా సంభవిస్తున్నాయి? సమాధానం ఆ దేశం భౌగోళిక దురదృష్టంలో ఉంది అని చెప్పొచ్చు. ప్రపంచంలోనే అత్యంత భూకంపం చురుగ్గా ఉండే ఘర్షణ మండలాల్లో ఒకటి గా పాకిస్తాన్ భూభాగం ఉంది.




**టెక్టోనిక్ ఘర్షణ మండలం: ఇండో-యురేషియన్ ప్లేట్ సరిహద్దు**

పాకిస్తాన్ రెండు భారీ టెక్టోనిక్ ప్లేట్లు ఢీకొనే సరిహద్దు వద్ద ఉంది. అవి ఇండియన్ ప్లేట్, యురేషియన్ ప్లేట్. సంవత్సరానికి 5 సెం.మీ. చొప్పున భారత ఫలకం ఉత్తరం వైపు కదులుతూ, యురేషియన్ ఫలకాన్ని ఢీకొంటోంది. ఈ కదలికే హిమాలయాలను సృష్టించిన శక్తి. ఈ ప్రాంతం అంతటా భూకంపాలను కొనసాగిస్తోంది. ఇలా భారత ఫలకం, యూరేషియన్ ఫలకం ఢీకొనడం వలన భూమి పొరలో ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది చివరికి భూకంపాల రూపంలో కనిపిస్తుంది. ఉత్తర పాకిస్తాన్ ముఖ్యంగా ఖైబర్ పఖ్తుంఖ్వా, గిల్గిట్-బాల్టిస్తాన్ ,బలూచిస్తాన్ వంటి ప్రాంతాలు భూకంపం ఎక్కువగా వచ్చే జోన్ లో ఉన్నాయి. పాకిస్తాన్ కొన్ని ఫాల్ట్ లైన్లు ఉన్నాయి. పాకిస్తాన్ చమన్ ఫాల్ట్ (పశ్చిమ పాకిస్తాన్), ప్రైమరీ కారకోరం థ్రస్ట్, ప్రైమరీ మాంటిల్ థ్రస్ట్, సాల్ట్ రేంజ్ థ్రస్ట్, రియాసి ,బాలకోట్%-%బాగ్ ఫాల్ట్‌లు (ఆజాద్ జమ్మూ ,కాశ్మీర్) వంటి ప్రధాన ఫాల్ట్ లైన్‌లతో నిండి ఉంది. ఈ లోపాలు ఆ ప్రాంతంలో ఏర్పడే టెక్టోనిక్ ఒత్తిడికి పీడన కవాటాల వంటివి. అవి జారిపోయినప్పుడు లేదా చీలిపోయినప్పుడు భూకంపాలు సంభవిస్తాయి.

భూకంపాల టెక్టోనిక్ శక్తుల వల్ల సంభవిస్తాయి. అయితే పర్వత ప్రాంతాలలో భారీ వర్షపాతం ,హిమనదీయ కరగడం వల్ల కొండచరియలు విరిగిపడతాయి. భూకంప కార్యకలాపాల వల్ల ఇప్పటికే బలహీనపడిన వాలులు అస్థిరమవుతాయి.

**హిందూ కుష్: భూమిపై అత్యధికంగా భూకంప సంభవించే ప్రాంతాలలో ఒకటి**

ఈ నెలలో సంభవించిన అనేక భూకంపాలు - మే 10న సంభవించిన 5.7 తీవ్రతతో సంభవించిన భూకంపం - ఈశాన్య ఆఫ్ఘనిస్తాన్‌లోని హిందూ కుష్ ప్రాంతంలో వచ్చింది.

ఈ ప్రాంతం తరుచుగా లోతైన ,శక్తివంతమైన భూకంపాలకు సంభవిస్తాయి. హిందూ కుష్ పర్వతాలలోని సబ్‌డక్టింగ్ ఇండియన్ ప్లేట్ యురేషియన్ ప్లేట్ కింద నిటారుగా ఉన్న కోణంలో మునిగిపోతుంది. హై-యాంగిల్ సబ్‌డక్షన్ భారీ ఒత్తిడి బిందువులను సృష్టిస్తుంది.

ఫలితంగా తరచుగా డెప్త్ భూకంపాలు దాదాపు 70%-%300 కి.మీ. దిగువన సంభవిస్తాయి. ఈ భూకంపాలు ఎక్కువసార్లు సంభవించినా తక్కువ నష్టాన్ని కలిగిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# కృత్రిమ రక్తం తయారు చేస్తున్న దేశం:2030 నాటికి మెడికల్ షాపుల్లో కొనుక్కోవచ్చు..!

**హైదరాబాద్ పెన్ పవర్:**రక్త మార్పిడి చాలా కాలంగా ఎమర్జెన్సీ, ఆపరేషన్ సమయంలో చాలా కీలకంగా ఉంది. ఇలాంటి సమయంలో బ్లడ్ నిల్వ చేయడం, సరైన టైంకి అందించడం వంటివి చాలా క్లిష్టమైన ప్రక్రియ.రక్తమార్పిడికి సరైన బ్లడ్ గ్రూప్ దొరకాలి.. దానిని శుద్ధి చేయాలి. ఇలా అనేక రకాల ప్రాసెస్ లుఉంటాయి. అయితే ఇన్ని ఇబ్బందులు ఎందుకు అనుకున్నారేమో గానీ జపాన్ కు చెందిన శాస్త్రవేత్తలు ఏకంగా కృత్రిమ బ్లడ్ నే తయారు చేస్తున్నారు. తయారీ ప్రక్రియ చివరి దశలో ఉంది. ఈ కృత్రిమ రక్తం గనక అందుబాటులోకి వస్తే వైద్య చరిత్రలో మరో మైలురాయిని సాధించినట్లే. వివరాల్లోకి వెళితే.. జీవితాన్ని పొడిగించడానికిరక్తం మానవ శరీరానికి అవసరమైన ఆక్సిజన్, పోషకాలు ,వ్యర్థాలను రవాణా చేయడంలో సహాయపడుతుంది. రక్తం ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు, ప్లేట్లెట్లు ,ప్లాస్మా వంటి అంశాలతో కూడి ఉంటుంది. ప్రమాదంలో గాయపడినప్పుడు లేదా ఆపరేషన్ సమయంలో రక్తం అవసరం చాలా ఉంటుంది. ఇలాంటి సమయంలో వివిధ రకాలగ్రూపులన్న రక్తం



దొరకడం చాలా కష్టంగా ఉంటుంది. అయితే ఈ సమస్య తీరే సమయం వచ్చింది. రక్తం కొరతకు చెక్ పెట్టేందుక జపాన్ కు చెందిన శాస్త్రవేత్తలు కృత్రిమ రక్తాన్ని తయారు చేస్తున్నారు. త్వరలో ఈ ఆర్టిఫిషియల్ బ్లడ్ అందుబాటులోకి రానుంది. జపాన్ లోని నారామెడికల్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఓ గొప్ప నిశ్శబ్ద విప్లవాన్ని ప్రారంభించారు. అదే కృత్రిమ రక్తం తయారు చేయడం. ఈ కృత్రిమ రక్తం..ఇప్పుడున్న నమూనాలకంటే 24 రెట్టు ఎక్కువ లైఫ్ ను కలిగిఉంటుందట. ఈ బ్లడ్ గ్రూప్ ఒకటే ఉంటుంది. అన్ని రకాల బ్లడ్ గ్రూప్ లు ఉన్నవారికి ఎక్కించొచ్చు. అంటే ఈ కృత్రిమ బ్లడ్ అందుబాటులోకి వస్తే రక్తదాతలు డోనేట్ చేయాల్సిన అవసరం తగ్గుతుంది. సమయానికి రక్తం దొరక్క ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండదు.

**ఎలా తయారు చేశారు,..?**

జపాన్ కు చెందిన నారా మెడికల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హిరోమి సకాయ్, ఆమె టీం గడువు ముగిసిన రక్తం నుంచి హిమోగ్లోబిన్ ను తీసుకొని వైరస్ నిరోధక షెల్ లో ఉంచి కృత్రిమ రక్తాన్ని తయారు చేస్తారు. ఇది గడువు ముగిసిన డొనేట్ చేయబడిన బ్లడ్ ప్రయోజనాలను పెంచుతుంది. అంతేకాదు బ్లడ్ గ్రూప్ లతో సంబంధం లేకుండా అన్ని గ్రూపులకు ఈ కృత్రిమ రక్తం ఎక్కించొచ్చు. ఈ ఆర్టిఫిషియల్ బ్లడ్ ప్రభావం చాలా ఎక్కువ. ఈ సింథటిక్ రక్తాన్ని రెండేళ్ల వరకు నిల్వ చేయొచ్చు. ఈ రక్తం ఉదా రంగులో ఉంటుంది.

ఈ ఆవిష్కరకు సపోర్టుగా చువో యూనివర్సిటీ ప్రొఫెసర్ త్నెయుకి కోమాట్స్ అనే శాస్త్రవేత్త అండ్ టీ.. ప్లాస్మాలోని సాధారణ ప్రొటీన్ అయిన అల్బుమిన్ ఉపయోగించి బ్లడ్ ప్రెషర్ ,స్ట్రోక్స్ రాకుండా, రక్తస్రావం వంటి వాటికి చికిత్స చేసేందుకు కృత్రిమ ఆక్సిజన్ క్యారియర్లను రూపొందించారు.

ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది..?

సకాయ్ ల్యాబ్‌లో ప్రస్తుతం క్లినికల్ ట్రయల్స్ జరుగుతున్నాయి.స్వచ్ఛంద కార్యకర్తలు 100 నుంచి

400 మిల్లీలీటర్ల కృత్రిమ రక్తాన్ని తీసుకుంటున్నారు. ఈ రక్తం సేఫ్, పవర్ ఫుల్ అని నిరూపితమైతే 2030 నాటికి జపాన్ అంతటా అమలు చేసే అవకాశం ఉంది.

## దేవనకొండలో సిపిఐ ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ



హైదరాబాద్ పెన్ పవర్: కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తూ ఇంటి నిర్మాణ వ్యయం 5 లక్షలకు పెంచాలని అలాగే సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసారావు, పట్టణ సహాయ కార్యదర్శి వి. రాజశేఖర్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో జూన్ 2వ తేదీన నిరుపేదలకు ఇంటి స్థలాలపై మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ దేవనకొండలో వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో రెండు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో సెంట్ అర సెంట్ ఇంటి స్థలాలు ఇచ్చారని ఇల్లు నిర్మించుకునేందుకు స్థలం ఏమాత్రం సరిపోలేదని అవి కూడా నివాసయోగ్యానికి పనికిరాని స్థలాలలో ఇవ్వడం వలన నిరుపేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ముందుకు రాలేదు అని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సందర్భంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని సూపర్ సిక్స్ హామీలో భాగంగా హామీ ఇవ్వడం జరిగిందని హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు ఏమీ మాట్లాడడం లేదని తక్షణమే నిరుపేదలైన వారికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు చొప్పున ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై. కండప్ప, సిపిఐ నాయకులు శేఖర్, రవి,భాస్కర్, మహబూబ్ బాషా, టైలర్ రామంజి, మధు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్లు ఫీజుల పై చర్యలు తీసుకోవాలనీ తాహశీల్దార్ కు వినతి:ఏఐఎస్ఎఫ్

హైదరాబాద్ పెన్ పవర్:మండల పరిధిలోని ఉన్న ప్రవేట్ స్కూళ్లలో అడ్మిషన్ ఫీజుల వసూలు పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున తాహశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు విష్ణు,కాసిమ్, సమీర్ తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో డొనేషన్ వసూలు చేయడం ప్రభుత్వ నిబంధనాల విరుద్ధమని, అంతేకాకుండా జీవో నెంబర్ వన్ ప్రకారంగా ఫీజులు వసూలు చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రు లు తో గవర్నమెంట్ వాడిని ఏర్పాటు చేసి ఆ కమిటీని బయట నోటీసు బోర్డులో ఉంచాలని,ఆ తర్వాత ఆ స్కూల్లో పిల్లలకు మౌలిక సదుపాయాలు కల్పించి ఫీజులు వసూలు చేయాలని జీవో నెంబర్ :1 ప్రకారంగా ఉండాలని వారు తెలిపారు.

గవర్నమెంట్ బాడీ ఏర్పాటు చేయకుండా పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయకుండా ఇష్టం సారంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ స్కూల్ లపై చర్యలు తీసుకుని వాటిని సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు....... పాల్గొన్నారు

# ఖడ్గ మృగానికి కోపమొస్తే ఇలాగే ఉంటది: టూరిస్టులకు చుక్కలు చూపించిన రైనో





హైదరాబాద్ పెన్ పవర్: ఖడ్గమృగాలకు ఫేమస్ అయిన అస్సాంలోని కజిరంగా నేషనల్ పార్కులో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. సరదాగా నేషనల్ పార్క్? చూద్దామని వచ్చిన పర్యాటకులకు ఖడ్గమృగం పట్టపగలే చుక్కలు చూపించింది. దీంతో ఉద్యానవనం అందాలు చూడటమేమో కానీ.. ఎక్కడ ప్రాణాలు పోతాయోనని టూరిస్టులు భయంతో గజగజ వణికిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్?గా మారింది.

అసలు ఏం జరిగిందంటే..?

గురువారం (మే 29) అస్సాంలోని కజిరంగా నేషనల్ పార్క్?ను వీక్షించడానికి కొందరు టూరిస్టులు వెళ్లారు. వీరంతా సఫారీ జీపుల్లో తిరుగుతూ ఉద్యానవన అందాలను తిలకించడంతో పాటు పార్కులోని జంతువులను ఆసక్తిగా చూస్తున్నారు. ఈ క్రమంలో టూరిస్టులు ఉన్న సఫారీ జీపు దగ్గరికి ఓ ఖడ్గమృగం దూసుకొచ్చింది. ఏమైందో తెలియదు కానీ.. టూరిస్టుల సఫారీ జీపుపై దాడి చేసింది. తన కొమ్ములతో జీపును బోల్తో పడేసేందుకు పలుమార్లు తీవ్రంగా ప్రయత్నించింది. దీంతో సఫారీ జీపు కుదుపునకు లోను కావడంతో దానిలోని టూరిస్టులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

ఈ క్రమంలో వెనక జీపులో ఉన్న పర్యాటకులు పెద్దగా అరవడంతో ఖడ్గమృగం భయంతో అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ ఊహించని పరిణామంతో టూరిస్టులు షాక్?కు గురయ్యారు. ఖడ్గమృగం తమపై దాడి చేయకుండా వెళ్లిపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పర్యాటకుల సఫారీ జీపుపై రైనో దాడి చేసిన దృశ్యాలను వెనక ఉన్నవారు వీడియో తీశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఫన్నీ కామెంట్లు చేస్తున్నారు.

అమ్మా జర్రుంటే చచ్చిపోదుమురా అని కొందరు.. ఖడ్గ మృగానికి కోపమొస్తే ఇలాగే ఉంటదని ఇంకొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇక, ఈ ఘటనపై తమకు సమాచారం అందిందని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కజిరంగా నేషనల్ పార్కులో ఇలాంటి ఘటనలు జరగడం ఇదే తొలిసారి కాదు. గతంలో కూడా ఇలాంటివి జరిగాయి. 2025 జనవరిలో కూడా ఓ మహిళ ఆమె కుమార్తెపైన రైనో దాడికి ప్రయత్నించగా.. వారు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు.

# రైల్వే అధికారులతో ఈటల రాజేందర్ సమీక్ష



హైదరాబాద్ పెన్ పవర్:

ఎంపి ఈటల రాజేదర్ శుక్రవారం నాడు రైల్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధిక రైల్వేలైన్లు, రైల్వేస్టేషన్లు ఉన్నాయి. దేశం నలుమూలలకు వెళ్ళే రైళ్లు ఈ ప్రాంతం గుండానే ప్రయాణిస్తున్నాయి. రైలు పట్టాలు దాటుతూ ప్రతి ఏడు వందలాదిమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ మరణాలకు శాశ్వత పరిష్కారం కోసం మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ రైల్వే అధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. సికింద్రాబాద్ లో నిర్వహించిన ఈ సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు, పలు నిర్ణయాలు తీసుకున్నారు.

అవసరం ఉన్న ప్రతి చోట రైల్వే అండర్ పాస్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని కోరారు. ముఖ్యంగా మనుషులు దాటడానికి ఎక్కువ సంఖ్యలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని సూచించారు. ఇవి లేకపోవడం వల్లనే పట్టాలమీద నుండి దాటుతూ చనిపోతున్నారు. రైళ్ల సంఖ్య పెరగడం, రైళ్ల స్పీడ్ పెరగడం, స్పీడ్ అంచనా వేయలేక మునుపటి లెక్కనే దాటేస్తామనే అతి విశ్వాసంతో రైళ్ళకింద పడుతున్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ రైళ్ళను చూసుకోక పోవడం, చెవుల్లో ఇయర్ ఫోన్ పెట్టుకొని పాటలు వింటూ హార్న్ కొట్టినా వినకపోవడం వంటి కారణాల వల్ల మరణాల సంఖ్య పెరుగుతుంది ఈ బ్రిడ్జులు సరిపోయెన్ని నిర్మాణం చేసిన తర్వాత..

ఆక్సిడెంట్స్ నివారణ కోసం శాశ్వత పరిష్కారంగా రైల్వే ట్రాక్ పక్కన ఫెన్సింగ్ వేయాలని కూడా ఈటల రాజేందర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు లేకపోయినా రైల్వే, కేంద్ర నిధులతో ఈ పనులు పూర్తి చేయాలని సూచించారు.నెల రోజుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న రైల్వే లైన్ల పై పూర్తిస్థాయి స్టడీ నిర్వహించి రిపోర్ట్ ఇస్తామని అధికారులు చెప్పారు. కేంద్రమంత్రి నుంచి కూడా తగినన్ని నిధులు తీసుకురావాలని అభ్యర్థన చేశారు కచ్చితంగా తీసుకురావదానికి కృషి చేస్తాను అని ఈటల రాజేందర్ తెలిపారు.

## జాగాలు ఇచ్చినవారికి ఇల్లు ఇవ్వడంలేదు

**హైదరాబాద్ పెన్ పవర్:** సికింద్రాబాద్ డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపుపై ఈటల రాజేందర్ స్పందించారు. సికింద్రాబాద్ ప్రాంతంలో 30 గజాలు 40 గజాలు స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారికి సికింద్రాబాద్ నడిబొడ్డున గుడిసెలను ఉండొద్దని డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు చేశారు. కానీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం జాగాలు ఇచ్చిన వారికి ఆ ఇల్లు కేటాయించడంలో విఫలం చెందారు. ఇల్లు కేటాయించకుండా చాలా సంవత్సరాల నుంచి అలానే ఉంటున్నాయి. అర్హులకు ఇల్లు ఇవ్వండి తప్ప బ్రోకర్లకు పైరవీకారులకు ఇల్లు ఇస్తే ఇబ్బందులు ఎదుర్కొంటారని కలెక్టర్ కి చెప్పామని అన్నారు.

ముందుగా భూమి ఇచ్చిన వారికి ఇళ్ల కేటాయింపు చేయాలని మరోసారి కోరుతున్నాము. కొంతమంది బ్రోకర్లు, పైరవీకారులు, ప్రభుత్వ సంబంధించిన నాయకులు ఇళ్లు కేటాయిస్తామని డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు పిచ్చిపిచ్చి వేషాలు వేయవద్దని చెప్తున్నాం.

కలెక్టర్ పాజిటివ్గా ఉన్నారు న్యాయాన్ని అమలు చేయడానికి సంకల్పంతో ఉన్నారు.. కాబట్టి కింద అధికారుల మీద నియంత్రణ పెట్టుకుని అక్రమాలు అన్యాయం జరగకుండా డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు జరగపాలని కోరాము. దీపిక నాయకత్వంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు కలెక్టర్ ను కలుస్తారు అని ఈటల రాజేందర్ తెలిపారు

## ఎంపీ వద్దిరాజును కలిసిన ఏల్ఏచ్పీఏస్ నాయకులు

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను లంబాడీ హక్కుల పోరాట సమితి (ఏల్ఏచ్పీఏస్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఏల్ఏచ్పీఏస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షుడు దశరథ్ నాయక్ ల ఆధ్వర్యాన పలువురు నాయకులు ఎంపీ రవిచంద్రను శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తిస్తూ రాజ్యాంగంలో పొందుపర్చాలని, గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి మైదాన ప్రాంతాలలో ఐటీడీఏలను నెలకొల్పాలని కోరుతూ ఎంపీ రవిచంద్రకు వినతిపత్రం సమర్పించారు. ఈవిధంగా తమ న్యాయమైన హక్కుల సాధనకు సంపూర్ణ మద్దతునివ్వాల్సిందిగా ఎంపీ వద్దిరాజుకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాజేష్, దశరథ్ నాయక్ ల వెంట ఏల్ఏచ్పీఏస్ నాయకులు శివాజీ నాయక్, నందూ నాయక్, గణేష్ నాయక్, లాలునాయక్ తదితరులు ఉన్నారు.

## తండ్రిపై కొడుకు దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆన్లైన్ బెట్టింగ్ కోసం డబ్బులు ఇవ్వలేదని కొడుకు తండ్రిపై కత్తితో దాడి చేసాడు. దాడి సమయంలో జరిగిన తోపులాటలో తండ్రి కొడుకులు ఇద్దరికి కత్తిపోట్లు తగిలాయి. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం పాత కోర్టు భవనం సమీపంలో రాచకొండ దేవభూమయ్య (62) అనే వ్యక్తి తన కుమారుడు నవీన్ (33) నివాసముంటున్నారు. కొంతకాలంగా నవీన్ మద్యం, ఆన్లైన్ బ్యాటింగ్కు బానిసగా మారి డబ్బులు పోగొట్టుకుంటున్నాడని తండ్రి తెలిపాడు. ఇదే సమయంలో గురువారం మళ్ళీ డబ్బులు కావాలని తండ్రితో గొడవకు దిగగా, డబ్బులు లేవని చెప్పిన తండ్రిపై కత్తితో దాడికి ప్రయత్నించాడు. గొడవలో తండ్రి కొడుకులు ఇద్దరికి గాయాలయ్యాయని, తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు వెల్లడించారు....

# రజాకార్, పుష్ప-2 సినిమాలకు అవార్డులను తిరస్కరించాలి




**హైదరాబాద్ పెన్ పవర్:**
రజాకార్ సినిమాకు, పుష్ప-2 సినిమాలో స్మగ్లర్ పాత్ర పోషించిన అల్లు అర్జున్ కు ఇచ్చిన గద్దర్ అవార్డులను తిరస్కరించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం ముగింపు సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను అవమానపరుస్తూ తీసిన రజాకార్ సినిమాకు ఉత్తమ చారిత్రక వారసత్వ సినిమా అవార్డు ఇవ్వడం సిగ్గు చేటైన చర్య అన్నారు. నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిందని, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, జమీందారులకు, జాగిర్దార్లకు వ్యతిరేకంగా భూమి పంచాలని, వెట్టిచాకిరి నుండి విముక్తి కావాలని నినాదంతో, బాంచన్ కాల్మొక్త అనే బానిస బతుకులు పోవాలని సాగిన పోరాటాన్ని హిందువులకు, ముస్లింలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంగా వక్రీకరిస్తూ తీసిన రజాకార్ సినిమాకి ఉత్తమ చారిత్రక వారసత్వ సినిమా అవార్డు రావడం సిగ్గుచేటు అని అన్నారు. ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, 10 లక్షల ఎకరాల భూములను పంచిపెట్టిన చరిత్ర ఎర్రజెండా పార్టీకి దక్కిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ పటేల్ సైన్యాలతో గ్రామాలపై పడి ప్రజలపై దాడి చేసి చంపించారని, నేడు అదే తీరుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ తీసిన సినిమాలకు ఉత్తమ సినిమా అవార్డులు ఇవ్వడం అమరవీరులను అవమానపరచడమే అన్నారు. అలాగే సమాజంలో విష సంస్కృతిని పెంచి పోషించే విధంగా ఎర్ర చందనం స్మగ్లర్ పాత్రలో నటించిన అల్లు అర్జున్ కు ఉత్తమ నటుడి అవార్డు ఇవ్వడం సరికాదని, ఇలాంటి పాత్రలకు గద్దర్ పేరుతో అవార్డు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నదని ప్రశ్నించారు. అలాగే మూఢనమ్మకాలను అశాస్త్రీయ భావజాలాన్ని పెంపొందిస్తూ వచ్చిన కల్కి సినిమాకి

కూడా ఉత్తమ సినిమా అవార్డు రావడం భారత సమాజాన్ని మూఢ విశ్వాసాలవైపు తీసుకెళ్లడమేనని అన్నారు. ఆర్ఎస్ఎస్ కు వంతపాడే సినిమాలకి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు ఇవ్వడం ఏంటని విమర్శించారు. ఇలాంటి సినిమాలకు అవార్డుల ప్రకటన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వాస్తవ సర్వేలతో సంక్షేమ పథకాల రూపకల్పన



**హైదరాబాద్ పెన్ పవర్:**
బేగంపేటలోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ చేసిన యంగ్ లైవ్స్ రౌండ్ - 7 సర్వే నివేదికను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క విడుదల చేసారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణలో విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, నేర్చుకునే సామర్థ్యం, పని, కుటుంబ పరిస్థితుల పై సెస్ సర్వే చేయడం అభినందనీయమని అన్నారు.

సర్వే నివేదికలు విధాన రూపకల్పనలో ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయి. క్షేత్రస్థాయి అధ్యయనాల వల్ల ప్రభుత్వ విధానాల్లో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించు కోవచ్చు. తెలంగాణలో విద్య, వైద్యం, పౌష్టికాహారం కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. పాఠశాలల్లో ప్రభుత్వ హాస్టల్లలో మెరుగైన విద్యతోపాటు, మెరుగైన భోజన సదుపాయాలను కల్పిస్తున్నామని అన్నారు.

సరైన పౌష్టికాహారం లేకపోతే విద్యార్థులు విద్య మీద దృష్టి సారించలేకపోతున్నారు. ఒక ఆదివాసి బిడ్డగా నాకు ఆకలి బాధ తెలుసు. అందుకే ఎక్కడ ఫుడ్ గ్యాప్స్ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నా ము. అమ్మాయిల్లో రక్తహీనతను నివారించేందుకు పోషకాలతో కూడిన చిక్కిల పంపిణీ పథకాన్ని ప్రారంభించాం. సెస్ నిర్వహిస్తున్న సర్వేలకు, అధ్యయనాలకు మా ప్రభుత్వం సహకారం పూర్తిస్థాయిలో ఉంటుంది. మీరు ఇచ్చే వాస్తవాల ప్రాతిపదికన ప్రజా సంక్షేమం కోసం మరిన్ని పథకాలు తీసుకొస్తాం. సర్వేలు కేవలం సర్వేల కోసమే జరగకూడదు. ప్రజల సమస్యలు, అభివృద్ధి ఆకాంక్షలు, విధానపరమైన లోటుపాట్లు తెలిపేలా సర్వేలు జరగాలి. వాస్తవాల ప్రాతిపదికన రూపొందిన సర్వేలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి పథకాలను రూపొందిస్తామని అన్నారు